రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# రంగారెడ్డి సిగలో మరో మణిహారం

- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు
- ప్రతిష్టాత్మక ఫాక్స్ కాన్ సంస్థ రాకతో లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి



ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఒప్పందం చేసుకుంటున్న ఫాక్స్ కాన్ ఛైర్మన్ యంగ్ ల్యూకి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 2, (ప్రభాతవార్త) :**
అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు ఉన్న ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల సంస్థ ఫాక్స్ కాన్ తెలంగాణలో భారీ పెట్టుబడులకు ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఒప్పందం చేసుకోవడం శుభ పరిణామం అని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆమె ప్రత్యే ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయంగా అనేక దేశాల ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగ ముఖ చిత్రాన్ని గుణాత్మకంగా మార్చిన గొప్ప సంస్థ హోన్ హై ఫాక్స్ కాన్ తమ ఉత్పత్తి కార్యకలాపాలకు తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా నుంచి చేపట్టనుండటం ఎంతో హర్షదాయకమని మంత్రి పేర్కొన్నారు. గురువారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాక్స్ కాన్ ఛైర్మన్ యంగ్‌ల్యూకి తో ఒప్పందం చేసుకోవడం రంగారెడ్డి జిల్లా చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానాన్ని రూపిందించి భారీగా పెట్టుబడులను రప్పించడంలో మంత్రి కేటీఆర్ చొరవ ఎంతో గొప్పదని మంత్రి సబితాఇంద్రారెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు కూడా మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫాక్స్ కాన్ ఛైర్మన్ యంగ్ ల్యూకి జిల్లాలో సంస్థ ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థల రాకకు బాటలు వేస్తుందన్నారు.

## సాధన కుటీర్‌ను సందర్శించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్



సాధన కుటీర్‌లను అక్రమ కూల్చివేతలను పరిశీలిస్తున్న స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్

**యాచారం, మార్చి 2 ప్రభాతవార్త**
వినోభానగర్‌లోని జ్ఞానసరస్వతి ఫౌండేషన్ సాధన కుటీర్‌లోని పురాతన కట్టడాలను ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా గత సంవత్సరం కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ జ్ఞానసరస్వతి ఫౌండేషన్ వారు లోకాయుక్తను సంప్రదించారు. ఆ వెంటనే ముందస్తు సమాచారం లేకుండా ఎలాంటి కూల్చివేతలు చేయరాదని మున్సిపాలిటీ వారిని ఆదేశించిన సంగతి తెలిసిందే. గత ఏడాదిగా లోకాయుక్తలో జరిగిన వాదనల అనంతరం లోకాయుక్త జడ్జి ఆదేశాల మేరకు ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక విచారణ బృందం గురువారం జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ సాధన కుటీర్‌ను సందర్శించారు. 2022, ఫిబ్రవరి 22న అక్రమంగా కూల్చివేసిన అన్ని కట్టడాలను దగ్గరుండి చూసి సాక్ష్యాలను తీసుకున్నారు. ముందస్తు సమాచారం ప్రకారం స్థానిక మున్సిపల్ కమీషనర్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, సిఐ, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక విచారణ బృందం అధికారి మాట్లాడుతూ అతి త్వరలోనే పూర్తి నివేదికను లోకాయుక్త జడ్జికి సమర్పిస్తామన్నారు. ఆ తరువాత తుది తీర్పు వెలువడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి ఫౌండర్ సదా వెంకట్‌రెడ్డి, వెంకటేష్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పెంచిన కమర్షియల్ టాక్స్‌లను 30పైసలకు తగ్గించాలని తీర్మానం

**శంకర్‌పల్లి, మార్చి 2, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మున్సిపాలిటీలో పెంచిన కమర్షియల్ టాక్స్‌లను 30పైసలకు తగ్గించాలని ఇదివరకే మున్సిపల్ కార్యవర్గంలో తీర్మాణం చేసి కలెక్టర్‌కు పంపించామని మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆమె గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ.... ఇంటి పన్నులు కమర్షియల్ టాక్స్‌లు విపరీతంగా పెరగడంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పెంచిన పనులను తగ్గించాలని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు తీర్మాణం చేసి పంపించామన్నారు. టాక్స్‌ల విషయంలో తగ్గించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# గ్యాస్ ధరల పెంపుపై నిరసన

-సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం కోత.. సబ్సిడీలకు మంగళం
-ప్రజావ్యతిరేక సర్కార్‌కు గుణపాఠం..
-పాల్గొన్న మంత్రులు హరీష్‌రావు, మల్లారెడ్డి



ఘట్‌కేసర్ బైపాస్ రహదారి చౌరస్తాలో జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న

**ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాసంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో కోత విధించి రాయితీలకు మంగళం పాడుతుందని రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు విమరి ్శంచారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బైపాస్ రహదారి చౌరస్తాలో గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు, కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. కేంద్రం గృహవినియోగం గ్యాస్‌పై రూ.50, వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై రూ.350ల చొప్పున పెంచి పేద, సామన్య ప్రజల నడ్డివిరుస్తుందని ఆయన ధ్వజమెత్తారు. తరచుగా పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతుండటంతో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి సర్కార్ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులకు కోత, గ్యాస్ సబ్సీడీపై కోత, పీఎం కిసాన్‌సమ్మాన్‌నిధి నిధుల కోత విధించిందని పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తిగానే గ్యాస్ ధరలు పెంచారని విమర్శించారు. రోడ్డు పక్కన చాయ్ బండి, టిఫిన్ బండి నడుపుకొని జీవించే పేదవ్యాపారులు వాణిజ్యగ్యాస్ సిలిండర్ ధర పెంపుతో జీవన బండి నడపలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రూ.400లు ఉన్న గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం రూ.1,130లకు చేరుకుందని మరోవైపు నిత్యావసరవస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో బిజెపి నేతలకు వృద్ధుల నుంచి నిరసన ఎదురవుతుందని సీఎం కేసీఆర్ ఆసరా పింఛను రూ.2,016లు ఇస్తున్నారు మీరు ఏమి ఇస్తున్నారని ప్రజలు వారిని నిలదీయగా వారి వద్ద సమాధానం లేదన్నారు. మోసపూరిత ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో బుద్ది చెప్పాలని మంత్రులు పిలుపునిచ్చారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేవరకు బీఆర్ఎస్ ఆందోళన కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. మోడీ డౌన్ డౌన్, పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాళ్లు ఖాళీ గ్యాస్‌సిలిండర్లను ప్రదర్శించి కట్టెలపొయ్యి మీద వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్లు మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, అనిత, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియానాయక్, మండల రైతుబంధు సమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మందడి సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎంపాల సుధాకర్‌రెడ్డి, గొంగళ్ల బాలేశ్, మండల పార్టీ అధ్యక్షులు నాగులపల్లి రమేశ్, ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, వార్డుసభ్యులు, ఆర్‌బిఎస్ సభ్యులు, సొసైటీ డైరక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పు తీర్చాలి... బ్యాంకు అధికారులు

-లేదంటే ఇంటికి తాళము వేస్తాం !
-అప్పు తీసుకోనిదే చెల్లించమంటే ఏలా ?
-గొట్లపల్లిలో బాధిత రైతు కుటుంబం ఆందోళన

**పెద్దేముల్, మార్చి 2, ప్రభాతవార్త:**
తీసుకున్న అప్పు తీర్చాలని లేదంటే ఇంటికి తాళము వేస్తామని అధికారులు చెప్పడంతో అప్పు తీసుకోనిదే చెల్లించమంటే ఎలా అని బాధిత రైతు కుటుంబం ఆందోళన వ్యక్తంచేశారు. వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం గొటపల్లి గ్రామానికి చెందిన వడ్డె ముక్తాలయ్యకు ఎకరములు 3.13 గుంటల అసైన్డ్ భూమి కలదు. తాండూరు తెలంగాణ గ్రామీణా బ్యాంకులో అట్టి భూమిపై 2019 సంవత్సరములో రూ.1 లక్షా 36వేల పంట రుణం తీసుకున్నారు. ఇప్పటి వరకు అసలు, వడ్డి కలిపి మొత్తము రూ.2లక్షల 15 వేలు అప్పు ఉందని బ్యాంకు అధికారులు డిమాండ్ నోటీసులో చూపారు. ఈ రుణం కాకుండా 2014లో ఎల్‌టి రుణం కింద రూ.50 వేలు తీసుకున్నారు. ఇట్టి అప్పు అసలు వడ్డి కలిపి మొత్తము రూ. 80 వేలు బాకి పడ్డారు. బాకి ఉన్న అప్పును చెల్లించాలని గురువారం టిజిబి రికవరి టీం అధికారి జైనా, తాండూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ రైతు ముక్తాలయ్య ఇంటి ముందు బైఠాయించారు. అప్పు చెల్లించకుంటే ఇంటికి తాళము వేస్తామని బ్యాంకు అధికారులు చెప్పారని రైతు ముక్తాలయ్య చెబుతున్నారు. రూ.2 లక్షల 15వేల అప్పులో కనీసం రూ.15 వేలు చెల్లిస్తే రెన్యువల్ చేస్తామని బ్యాంకు అధికారులు వత్తిడి తెచ్చారు. ఇందుకు ముక్తాలయ్య తన కొడుకు సురేష్‌కు ఇట్టి విషయము వివరించారు. జెక్కెపల్లి సమీపంలోని ఆర్‌బిఎల్ ప్యాక్టరీలో సెంట్రింగ్ పనిచేస్తున్న సురేష్ ఇతరుల వద్ద రూ.5 వేలు చేబదులు చేసి బ్యాంకు అధికారులకు చెల్లించారు.అయితే రూ. 50 వేల అప్పు తాను తీసుకోనిదే తనతో సంతకం చేయించి తనపై అప్పు చూపుతున్నారని ముక్తాలయ్య చెబుతున్నాడు. రూ.2 లక్షల 15 వేల అప్పు ఉన్నది మాత్రము నిజమని, రూ.50 వేలు మాత్రము అప్పులేదని, దానిని చెల్లించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఇట్టి విషయము బ్యాంకు అధికారులను వివరణ కోరగా ముక్తాలయ్య అప్పు తీసుకున్నది నిజమని,అందుకు అగ్రిమెంట్‌పై సంతకాలు ఉన్నాయని, ఇంటికి తాళము వేస్తామన్నది అబద్ధమని అన్నారు.



అప్పు చెల్లించాలని ఇంటిముందు కూర్చున్న బ్యాంకు అధికారులు

**తెలంగాణ ప్రభుత్వం రుణమాఫి చేసి ఉంటే సమస్యలు వచ్చెవి కావు : హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సిములు**
తెలంగాణ ప్రభుత్వం హమి ఇచ్చిన రుణమాఫీ సకాలంలో చేసి ఉంటే ఇటువంటి సమస్యలు వచ్చెవి కావని హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సిములు అన్నారు. రుణమాఫీ చేయకపోవడం వల్ల అసలుతో సమానంగా వడ్డి అవుతుందని అట్టి అప్పును రైతులు చెల్లించలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కేసిఆర్ ప్రభుత్వం రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## పింఛన్ కోసం రోడ్డెక్కిన వృద్ధులు

**కొడంగల్,మార్చి 2ప్రభాతవార్త**
మండల పరిధిలోని హస్నాబాద్,అలేడ్ గ్రామాలకు చెందిన వృద్దులు గురువారం పింఛన్ కోసం రోడ్డుపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... గత రెండు నెలలుగా పింఛన్‌లు ఇచ్చేందుకు ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత నెలలో సైతం కేవలం 3 రోజులు మాత్రమే పింఛన్‌లు అందించారని తెలిపారు.దీంతో కేవలం 30 శాతం నుంచి 40 శాతం మంది వృద్దులకు మాత్రమే పింఛన్‌లు వచ్చాయని మిగితా వారికి అందలేదని తెలిపారు.గురువారం ధర్నాచేసిన వారిలో రెండు నెలలు,మూడు నెలలుగా పింఛన్‌లు అందనివారు ఉన్నారని తెలిపారు.విషయం తెలుసుకొని పోలీసులు వృద్దులకు అధికారులతో మాట్లాడించి ధర్నాను విరమింపజేశారు.ఈ విషయమై హస్నాబాద్ ఎన్‌పీఎం పద్మనాభరావుతో ప్రస్తావించగా రెండు గ్రామాలకు కలిపి సుమారు 800 మంది వరకు ఉన్నారని తెలిపారు.గత నెలలో రాష్ట్ర వ్యాప్తంగా 3 రోజులే ఇవ్వడంతో ఇక్కడ ఇవ్వలేకపోయామని,ఈ నెలలో అందరికి అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు.



హస్నాబాద్‌లో రోడ్డుపై ధర్నా చేస్తున్న వృద్దులు

## పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ తిరుపతిరావు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 2, (ప్రభాతవార్త) :**
ఏప్రిల్ 3వ తేది నుంచి ప్రారంభమయ్యే పదవ తరతి పరీక్షలకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు అధికారులను ఆదేశించారు. గురవారం సమావేశం మందిరంలో పదవ తరగతి పరీక్షలపై సంబంధిత అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఏప్రిల్ 3వ తది నుంచి 13వ తేది వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు చేపట్టవలసిన ఏర్పాట్లను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 226 పరీక్షా కేంద్రాల ద్వారా 49,547 మంది విద్యార్థులు, రెగ్యులర్ 729 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరవుతున్నారని, 34 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని, పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సకాలంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి ఒక ఏఎన్ఎంను కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారును ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగ్గా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా విద్యాశాఖ అధికారి, పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### బొక్కల కంపెనీని వెంటనే మూసి వేయాలి

**యాచారం, మార్చి 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో వెంకటేశ్వరస్వామి గుడి పక్కన, రైతుల పంట పొలాల మధ్యలో ఏర్పాటు చేసిన కిసాన్ అగ్రో ఫీడ్స్ కంపెనీని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2న చేపట్టిన నిరసన దీక్ష గురువారం 29వ రోజు కొనసాగింది. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కిసాన్ ఆగ్రో కంపెనీలో చట్టవిరుద్దంగా పశువుల వ్యర్థాలను నిల్వ ఉంచి వాటితో కల్తీ వంట నూనె, డాల్డా, నెయ్యి వంటివి ఈ కంపెనీలో చేస్తున్నారన్నారు. ఈ పశువుల వ్యర్థ పదార్థాలు నిల్వ ఉంచడం వలన చుట్టుపక్కల గ్రామాల్లో భరించలేని దుర్గంధం రావడంతో చుట్టుపక్కల గ్రామాలు తక్కళ్లపల్లి, తుమ్మలోనిగూడ, కిషన్‌పల్లి, చింతపల్లి తండాలలోని ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అదే విధంగా ఇక్కడ తయారు చేసిన ఈ కల్తీ నూనెను హైద్రాబాద్ వంటి నగరాలకు తరలించి అక్కడి ప్రజల ఆరోగ్యాలకు కూడా హాని కలిగిస్తున్నారన్నారు. వెంటనే దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కంపెనీని మూసివేయాలని డిమాండ్ చేశారు.

# చేతి స్పర్శ కోల్పోయిన బాలింతకు మెరుగైన వైద్యం !

- మాతాశిశు ఆసుపత్రిని సందర్శించిన డీసీహెచ్ఎస్
- బాలింత ఘటనపై విచారణ
- బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామి




తాండూరులోని మాతా శిశు ఆసుపత్రి.

**తాండూరు, మార్చి 2, ప్రభాతవార్త :**
“ ప్రసవం కోసం వస్తే ఇన్‌ఫెక్షన్ అంటగట్టారు ”ఘటనపై జిల్లా వైద్య అధికారులు స్పందించారు. గురువారం వికారాబాద్ డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ తాండూరులోని మాతా శిశు ఆసుపత్రిని సందర్శించారు. బాలింత ఘటనపై విచారణ జరిపారు. బాధితురాలికి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. తాండూరులోని మాతా శిశు అసుపత్రిలో ప్రసవం కోసం వచ్చిన పార్వతమ్మ అనే బాలింతకు కుడిచేతి స్పర్శ కోల్పోయిన సంఘటన వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ప్రసవం సమయంలో పార్వతమ్మ చేతికి వైద్య సిబ్బంది ఇచ్చిన ఇంజక్షన్ వల్ల ఇన్‌ఫెక్షన్ సోకి చేతి స్పర్శ కోల్పోయిందంటూ, నిర్లక్ష్యంగా వ్యవహారించిన సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గత నాలుగు రోజుల క్రితం బాధిత కుటుంబసభ్యులు ఆసుపత్రి సూపరిండెంట్‌కు ఫిర్యాదు చేశారు. పత్రికల్లో వచ్చిన కథనాలపై స్పందించిన ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. గురువారం వికారాబాద్ డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్ మాతా శిశు ఆసుపత్రికి చేరుకొని విచారించారు. బాధిత కుటుంబసభ్యులను పిలిపించి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బొంరెడ్డిపల్లికి చెందిన హరిజన్ శ్రీనివాస్ భార్య పార్వతమ్మ జనవరి 17న ప్రసవం కోసం మాతా శిశు ఆసుపత్రికి వచ్చిందని, అయితే ప్రసవం సమయంలో వైద్య సిబ్బంది పార్వతమ్మకు ఇచ్చిన ఇంజక్షన్ వల్లే చేతి స్పర్శ కోల్పోయినట్లు విచారణలో తేలిందని తెలిపారు. స్పర్శ కోల్పోయిన విషయం గమనించిన సిబ్బంది మరుసటి రోజు బాలింతను హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి రెఫర్ చేశారని అన్నారు. కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రితో పాటు మహబూబ్‌నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రి, హైదరాబాద్‌లోని నిమ్స్ అసుపత్రిలో చికిత్స చేయించుకున్నట్లు తెలిసిందని అన్నారు. ఈ క్రమంలో పార్వతమ్మ చేతికి ఇన్‌ఫెక్షన్ సోకిందని అనుమానించి గత సోమవారం జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్‌ను కలిసి జరిగిన సంఘటనపై ఫిరాయదు చేశారని గుర్తు చేశారు. పార్వతమ్మ ప్రసవం సమయంలో ఓ స్టూడెంట్ నర్సు, ఓ స్టాప్ నర్సు ఇద్దరు పర్యవేక్షణలో ఉన్నారని తెలిపారు. వారు అందించిన వైద్యంలోనే తడబాటు జరిగిందని, ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా చేతి స్పర్శ కోల్పోయిన పార్వతమ్మకు గాంధీ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. సోమవారం ఆమెను గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేసి శస్త్ర చికిత్స అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవిశంకర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం


సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జడ్పిటిసి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 2,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో గురువారం సిసి రోడ్డు పనులను జడ్పిటీసి బంగారు స్వరూప ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్లు వేయడం వల్లన కాలనీలు శుబ్రంగా తయారు అవుతాయని అన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రెమ్‌కుమార్,వెంకటస్వామి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, పిఎసిఎస్ డైరెక్టర్ జబ్బార్, వెంకటేష్, పిట్ట వెంకటయ్య, ఆహ్మద్, రాంచంద్రయ్య, బుచ్చయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరిని కాదు 40మందిని చితక బాదిన గురుకుల ఉపాధ్యాయుడు


ఉపాధ్యాయుడు రాజేష్ కొట్టాడని చెబుతున్న విద్యార్థులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 2,(ప్రభాతవార్త):** గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఓ విద్యార్థిని ఉపాధ్యాయుడు చితక బాదిన సంఘటన పాఠకులకు విధితమె. గురుకుల పాఠశాలను మండల విలెకరులు సందర్శించగ అక్కడ కొత్త విషయాలు బయటకు వచ్చాయి. పాఠశాలలో పని చేస్తున్న రాజేష్ విద్యార్థులను ఇష్టానుసారంగ చితక బాదాడు. 6,7 తరగతులకు చెందిన దాదాపు 40మంది విద్యార్థులకు చితక బాదాడు. ఇందులో కొంత మంది విద్యార్థులకు వాతలు వస్తే మరికొంత మంది విద్యార్థులకు వేళ్లు, మోకాళ్లపై కొట్టడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఇదిలా ఉంటే బోజనం సమయంలో అన్నం రెండవ సారి పెట్టాలని విద్యార్థులు కోరితే బిచ్చాగాళ్ల ఆడుగుతారేమంటు హినంగ మాట్లాడినట్లు విద్యార్థులు తెలిపారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపల్‌ను వివరణ కోరగ రాజేష్‌పై పోలీసు కేసు నమోదు చేయిస్తామని తెలిపారు.

### అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రానైట్ నిర్మాణ పనులు ప్రారంభం

**తలకొండపల్లి మార్చి2,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట్ గ్రామంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రానైట్ నిర్మాణానికి వెంకట్రావు పేట యువకులు ,పెద్దలు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డిని కోరాడంతో ఆయన హామి ఇచ్చారు.దీంతో గురువారం గ్రానైట్ నిర్మాణం పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,యువకులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



**తలకొండపల్లి మార్చి2,ప్రభాతవార్త :** పేదలకు సిఎం సహాయనిధి పథకం వరంగా మారిందని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీ ఎండవెల్లికి చెందిన గుద్దేటి రామచంద్రయ్య,జంగయ్యకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 16వేల రూపాయల చెక్కును ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరక్టర్ మావిలపల్లి వెంకట్ రెడ్డి,చుక్కాపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మాల్ రెడ్డి,గుద్దెటి కృష్ణయ్య,వార్డు మెంబర్ శ్రీను,నాయకులు,జగన్ నాయక్, హుమ్లా నాయక్,రంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి మార్చి2,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కాలే భీమమ్మ మరణించడంతో వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ చంద్రయ్య 2వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణయ్య రవి,బాల్ జంగయ్య ,శేఖర్,శీను,కృష్ణయ్య, మహేష్,కిరణ్,రాములు,మల్లయ్య,ఆంజనేయులు,కృష్ణ,పాల్గొన్నారు.

## ఈదులపల్లి శివాలయంలో చోరీ

### -అమ్మవారి పుస్తెలుమెట్టెలు అపహరణ

**నందిగామ మార్చి2,ప్రభాతవార్త :** నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో,చిల్లర దోంగలు స్వైర విహారం చేవారు.వేర్వేరు ఆలయాల్లో, ఓ ఇంట్లో తాళాలు పగుల గోట్టి బీభత్సం సృష్టించారు.నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య, ఈదులపల్లి మాజీ సర్పంచ్ పట్వారీ శ్రావణ్,గ్రామస్థుల కథనం ప్రకారం సంఘటన వివరాలిల్లా ఉన్నాయి...ఈదులపల్లి గ్రామంలో ఉన్న శివాలయంలో బుధవారం రోజులాగే పోద్దున శివాలయంలో పూజ చేయడానికి ఆలయ పూజారి విజయ్ వచ్చారు.అప్పటికే గుడి తలుపులు,తాళాలు విరగొట్టి ఉండడంతో సత్వరమే గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు.ఆలయ లోపలికి వెళ్లి చూడగా అమ్మవారి బంగారు పుస్తేమెట్టెలు సుమారు 5 గ్రాముల,రూ.35 వేలు విలువ చేసే ఆబరణాలు ఆపహారించుకుపోయారు.ఆంజనేయస్వామి దేవాలయంలో హుండి, శివాలయంలో పట్వారీ శ్రవణ్ అన్న ఇంట్లో తాళాలు పగలగొట్టి వెళ్లారు.ఈ సంఘటనపై ఆలయ పూజారి,గ్రామస్థుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని,ఆలయ పరిసరాలను సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య పరిశీలించి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.


ఈదులపల్లి శివాలయంలో గుడిగ్రిల్స్ ,గుడి తలపుల తాళాలు పగులగొట్టిన దృశ్యం

# పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి


గ్యాస్ ధరలు తగ్గించాలని చేవెళ్ల మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు


పెంచిన సిలిండర్ ధరలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

**చేవెళ్ల మండలంలో**

**చేవెళ్ల మార్చి 2,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు.పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు నిరంతరం పెంచుతూనే ఉందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు బ్యారెల్ ధరలు తగ్గినప్పుడు భారత దేశంలో పెట్రోల్, డిజీల్, గ్యాస్ ధరలు ఎందుకు తగ్గడంలేదన్నారు. పేద ప్రజలు వాడే నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతుంటే ధనికులు ప్రయాణం చేసే విమానపు ఇంధనం ధరలు తగ్గుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సంపన్న వర్గాలకు బాసటగా నిలుస్తు, పేద ప్రజలకు వ్యతిరేకంగా నడుచుకుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వంకు తగిన గుణపాఠం చేప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, ప్రభులింగం, సుధాకర్‌గౌడ్, వడ్ల సత్యనారాయణ, అంజయ్య,సత్తిరెడ్డి, మంజూల, విజయమ్మ, మీనాక్షి,శివ, శివయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలంలో**

**కడ్తాల్,మార్చి 2 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ గ్యాస్ ధరలకు నిరసనగా కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, ఏఐసిసి కార్యదర్శి చల్లావంశీ చంద్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నరెంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం చేస్తూ భారీ ర్యాలీతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని కోరుతూ రూ. 50 పెంచడం వల్ల దాదాపు రూ. 1200లకు రేటు పెరగడంతో సామాన్యుల నడ్డి విరిగే విధంగా పాలక ప్రభుత్వము వ్యవహరించడం శోచనీయమన్నారు. బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాల పాలసీల వల్ల ధనవంతులే ధనవంతులు అవుతున్నారని పేదవాళ్లు పేదవాళ్లుగానే మిగిలిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను తగ్గించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం కరెంటు ఛార్జీలను, బస్ ఛార్జీలను, లిక్కర్ ఛార్జీలను, భూమి రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుంటే దీనికి పోటా పోటీగా కేంద్ర ప్రభుత్వం సిలిండర్ గ్యాస్, పెట్రోల్, డీజిల్ పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. కేంద్రంలో రాహుల్‌గాంధి నాయకత్వంలో రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేవలం రూ. 500లకే అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీక్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు యాల నర్సింహ, సింగిల్ విండో అధ్యక్షుడు చేగురి వెంకటేష్, కో ఆప్షన్ మెంబర్ జంగీర్ బాబా, నాయకులు గురిగల్ల లక్ష్మయ్య, బిచ్యానాయక్, మలే మల్లేష్, కందికంటి యాదయ్య, మల్లయ్య, అజ్గార్, అలి,శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హీరాసింగ్, క్యామ రాజేష్, తులసిరామ్, బోసురవి, రాజేందర్ గౌడ్, రంగా, శ్రీశైలం, మహేష్, శ్రీకాంత్, నరేష్, శివ, ప్రజలు పాల్గొన్నారు.

## టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన కొత్తపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీ

**యాచారం, మార్చి 2 ప్రభాతవార్త**

టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డిని గురువారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామశాఖ కాంగ్రెస్ నూతన కమిటీ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలంలో ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన కావలి బాలయ్యను మండల కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా బాలయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామశాఖ నూతన కమిటీ అధ్యక్షులు ఎండి రన్ని, యూత్ అధ్యక్షులు కాలే కుమార్, కమిటీ సభ్యులతో కలిసి మల్‌రెడ్డి రంగారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇల్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, దళిత బంధు పేరుతో దళితులను మోసం చేస్తూ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పిస్తామని, రుణమాఫీ వంటి హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి మోసం చేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. రాబోయే కొద్ది నెలల్లో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు లేని నిరుపేదలకు రూ. 5 లక్షలు ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం, రూ. 2 లక్షల రుణమాఫీ, కౌలు రైతులను ఆదుకుంటామన్నారు. ఉచిత వైద్యం, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, గ్యాస్ రూ. 500లకే ఇచ్చి ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఇట్టి విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగారెడ్డి, కార్యదర్శి కొండాపురం కృష్ణ, యూత్ ఉపాధ్యక్షులు మహేందర్, కార్యదర్శి పోలె మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ పోలె వంశీ, సీనియర్ నాయకులు వెంకటయ్య, జంగయ్య, రాములు, ఎల్లయ్య, కృష్ణయ్య, యాదయ్య, గుడ్ల మహేష్, సంజీవ, బైండ్ల రవీందర్, కాలే లింగం, చిక్కుడు వెంకటేష్; యాదగిరి, లింగం, అమీర్, మహేందర్‌రెడ్డి, చంద్రయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.


నియామక పత్రాన్ని రంగారెడ్డి చేతుల మీదుగా అందజేస్తున్న దృశ్యం

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి


కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ బాబురావు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 02,(ప్రభాతవార్త):** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతీష్టాత్మకంగ నిర్వహిస్తున్న కంటటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లెడు గ్రామ సర్పంచ్ బాబురావు అన్నారు. గురువారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. గ్రామంలోని ప్రజలకు కంటి సమస్యలు ఉంటే పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వం ఉచితంగ కంటి పరీక్షలు చేయించి అద్దాలు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు ప్రవీన, యాకుబ్, నరేష్, పంచాయితి కార్యదర్శి సమత, యాదమ్మ, అనురాధ, అనసూయ, రాములమ్మ, యాదయ్య, వెంకటేష్, ఎల్లేశ్వర్, నవీన్, లక్ష్మయ్య, సాయిలు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ రూ.500లకే ఇస్తాం

### -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండకట్టడానికే హాత్ సే హాత్ జోడో యాత్ర
### -రైతులకు రూ.2లక్షలు రుణమాఫి
### -జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి


ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో హాత్ సే హాత్ జోడో యాత్రలో మాట్లాడుతున్న జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మార్చి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్యాస్ సిలిండర్ రూ.500వందలకే ఇస్తామని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి,టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి అన్నారు.ఏఐసిసి పిలుపు, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఏండకట్టడానికే ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని,పథకాలను ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో,కేంద్రంలో తొమ్మిదేండ్లుగా దుర్మార్గపు పాలనను కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు.సోంత స్థలం ఉన్న అర్హులైన వారందరికి ఇళ్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తామని హామి ఇచ్చారు.రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫి చేస్తిమని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సినియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్(శేఖర్ మామ),సీనియర్ నాయకులు కృష్ణ,స్టేట్ కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరి వెంకట్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ గౌడ్,నాయకులు శ్రీధర్ రెడ్డి,ఉదయ్‌పాల్ రెడ్డి,రఘు,జయమ్మ,ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బతుకు భారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**శంకర్‌పల్లి, మార్చి 2, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం విపరీతంగా గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బతుకు భారం చేస్తుందని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఇప్పటి వరకు మూడు నెలల్లోనే ఇంట్లో వాడే గ్యాస్ సిలిండర్ రూ.500 వరకు పెంచడం చూస్తుంటే ఈ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ బడా బాబుల కోసమే పనిచేస్తూ మధ్యతరగతి జీవితాలు అతలాకుతలం చేస్తుందన్నారు. హోలీ పండుగ సమయన ఇంట్లో వండుకునే గ్యాస్ ధర రూ.50, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.350కు పెంచడంతో ఇటు సామాన్య ప్రజలతో పాటు చిరువ్యాపారాలను చేసుకునే వారు ఎంతో నష్టపోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు వెంటనే తగ్గించాలని లేకుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## కంటి వెలుగు పేదల జీవితాల్లో కాంతి


కంటి పరీక్షలు చేయించు కుంటున్న రవీందర్‌రెడ్డి

**కొత్తూర్, మార్చి 2, ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో కాంతి నింపుతుందని కొత్తూర్ మండలం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం కొత్తూర్ మండలంలోని కొడిచెర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో కొత్తూర్ మండలం ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈశిభిరంలో తను కూడా కంటి పరీక్షలు చేయించుకున్నానన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కంటి వెలుగుతో పేదల జీవితాల్లో కాంతిని నింపుతుందన్నారు. సీఎం కేసీఆర్ మానస పుత్రిక అయిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దేశంలో ఎక్కడే లేని సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. ఈఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## కొత్తపల్లి, చౌదర్‌పల్లిలో కంటి వెలుగు శిబిరాలు

**యాచారం, మార్చి 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని, చౌదర్‌పల్లి గ్రామాల్లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లో నిర్వహించిన శిబిరాల్లో 263 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 12 మందికి కళ్లద్దాలను పంపిణీ చేసినట్లు వైద్యాధికారులు రాజ్యలక్ష్మి, ప్రియాంక, మౌనికలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ శోభారాణి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదాని కోసమే కేంద్రం గ్యాస్ ధరలు పెంపు

### విజయ్‌ఆర్యా క్షత్రియా బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి

**మొయినాబాద్, మార్చి 02, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం దేశంలో సామాన్యూలకు నిత్యవసరల్లో అత్యంత ముఖ్యమైన గ్యాస్ సిలిండర్ ధరలను ఆదానిని ఆదుకోవడానికే పెంచారన్నారు, ఇష్టానుసారంగా దేశ సంపదను ఆదానికి కట్టబెట్టి, ఇడెన్‌బర్గ్ ఇచ్చిన నివేధికతో కూదేలైన అదాని ఆర్థిక సంస్థలు, వాటిని రక్షించడానికి, దేశంలోని సామాన్యులపై ఎల్‌పిజిగ్యాస్ 14.5 కెజీ పై 50 రూపాయలు, కమర్షల్ గ్యాస్ పై 350 రూపాయలు పెంచడం ఇది పేదప్రజల నోటిలో మట్టికోట్టడమే అన్నారు, ఇప్పటికిప్పుడు ఇష్టానుసారంగా ధరలు పెంచడాన్ని బిఎస్పి పార్టీ పూర్తిగా వెతిరేకిస్తుందని, అదానీని ఆదుకోవాలంటే వారు అక్రమంగా దేశాన్ని దోచుకున్న పైసలు ఇవ్వాలి, పేద ప్రజల రక్తం తాగడమేందుకన్నారు, నిత్యం రోజువారి కూలి ధరలను పెంచడం చేతకాని ప్రభుత్వాలకు నిత్యవసర వస్తువులపై ధరలు పెంచే అధికారం లేదన్నారు, అటు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మరిచి కార్పోరేట్ వ్యవస్థలతో కుమ్మకై సామాన్యులపై భారం మోపుతున్నారన్నారు, కేంద్రం పెట్రోల్,డీజిల్, ధరలపై పెంచిన ధరలతో వచ్చిన రాబడిని ఎవరికి కట్టబెట్టారో, ఇప్పుడు గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి ఎవరిని పెంచి పోషిస్తారో భైరంగాంగా చెప్పాలని డిమాండ్ చేశారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రోజులు దగ్గర పడ్డాయని, ప్రజలు ఈ నిరంకుష ప్రభుత్వాలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు, వెంటనే కేంద్రం గ్యాస్ సిలిండర్ ధరలను దించకపోతే ప్రజల పక్షాన తెలంగాణ రాష్ట్ర బిఎస్పి పార్టీ యుద్ధం చేస్తుందన్నారు, ఈ దేశంలో ఉండే పేద ప్రజల నుండి పుట్టిందే బిఎస్పి పార్టీ అని, అలాంటి పేద ప్రజల పై ఇష్టానుసారంగా నిత్యవసర ధరలను పెంచితే చూస్తు ఊరుకోమని అన్నారు, వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించకపోతే బిఎస్పి పార్టీ తరుపున ప్రభుత్వాలతో పేద ప్రజల పక్షాన పోరాటం చేయడాన్ని సిద్ధమౌతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## తండాల్లో కొనసాగుతున్న పండుగలు

**కొడంగల్,మార్చి 2ప్రభాతవార్త** మండలంలోని పలు తండాల్లో భవానీమాత పండుగలు ఘనంగా కొనసాగుతున్నాయి.ప్రతి తండాలో తండావాసులు రెండు సంవత్సరాలకు ఒకసారి తండా మొత్తం కలిపి జరుపుకొనే పండుగ అనవాయితీగా వస్తుందన్నారు.అందులో భాగంగా మండలంలోని పల్గురాళ్ళతండాలో గత రెండు రోజులుగా భవానీమాత పూజలు భక్తిశ్రద్ధలతో చేపడుతున్నారు.ప్రతి ఇంటిముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని తమతమ ఇళ్ళ ముందు భవానీ మాతకు తెల్లవార్లు పూజలు నిర్వహించారు.అక్కడే బంధువులకు భోజనాలు ఏర్పాటు చేసి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ


.ఉద్దెమర్రికి చెందిన టి.రంజిత్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు కావటంతో చెక్కును అందజేసిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న నాయకులు

**శామీర్‌పేట, మార్చి 2, ప్రభాతవార్త** ఉద్దెమర్రి గ్రామానికి చెందిన టి.రంజిత్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు కావటంతో లబ్దిదారునికి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి చెక్కును అందజేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామానికి చెందిన టి.రంజిత్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ 35వేల రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు అయినట్లు తెలిపారు. అనారోగ్యంతో ఉండి ఆరోగ్యసేవలు పొందటానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజీవ్‌యాదవ్, పలువురు పాల్గొన్నారు.

## హెచ్‌పీసీఎల్ గెయిల్ సంస్థల ఆధ్వర్యంలో పైపులైన్ లికేజీపై మాక్‌డ్రిల్


మాక్‌డ్రిల్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న కంపెనీ డీజీఎం టి. రఘుపతి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 2, ప్రభాతవార్త:** భూమిలోపల నుండి పేట్రోల్, గ్యాస్ పైపులైన్ ఉన్నచోట రైతాంగం ఎలాంటి తవ్వకాలు చేపట్టరాదని హెచ్‌పీసీఎల్, గేయిల్ సంస్థల డీజీఎం టి. రఘుపతి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లో గురువారం హెచ్‌పీసీఎల్, గేయిల్ సంస్థల ఆధ్వర్యంలో సంయుక్తంగా మాక్ డ్రీల్ నిర్వహించారు. ప్రమాదాలు తలెత్తినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించడానికి మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన చమురు సంస్థల డీజీఎం మాట్లాడుతూ పైపులైన్‌లు ఉన్నచోట ఎక్కడైనా లీకేజీలు ఏర్పడిన, మంటలు చేలరేగిన వెంటనే గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అటువైపు ఎవరిని వెళ్లనీయకుండా చూడాలని అన్నారు. మొదట ప్రాణనష్టం కాకుండా తదుపరి ఆస్తి నష్టం జరుగకుండా గ్రామస్తులు చర్యలు చేపట్టాలని కోరారు. మంటలు చేలరేగిన, పైపులైన్ లీకేజీలు ఏర్పడిన తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్తులకు మాక్‌డ్రిల్ నిర్వహించి చూపించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎస్. జంగయ్య, జి. శ్రీను, ఎఎస్. రెడ్డి, గ్రామ సర్పంచ్ కె. జలజ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యాచారం, మార్చి 2 ప్రభాతవార్త** మండలంలోని తుమ్మలోనిగూడ, చౌదర్‌పల్లి ఫీడర్‌ల విద్యుత్ మరమ్మత్తు పనులు, విద్యుత్ తీగలకు అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొత్తపల్లి, గడ్డమల్లయ్యగూడ, కొత్తపల్లి తండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సందీప్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## ప్రాన్సీస్‌రెడ్డి మృతిపట్ల రాజకీయ ప్రముఖుల సంతాపం

**కొత్తూర్, మార్చి 2, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కరుణ హార్డ్‌వేర్ దుకాణం యాజమాని బి.ప్రాన్సీస్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. ఉమ్మడి మండలంలో మంచిపేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ప్రాన్సీస్‌రెడ్డి ఆకాల మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు ప్రాన్సీస్‌రెడ్డి స్వగ్రామమైన పాతీమాపూర్‌కు చేరుకుని ప్రాన్సీస్‌రెడ్డి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాన్సీస్‌రెడ్డి మృతి చెందిన సమాచారం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వీర్లపల్లి శంకర్ హుటాహుటిన ఫాతీమాపూర్ చేరుకుని ప్రాన్సీస్‌రెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రాన్సీస్‌రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుని వేడుకున్నారు. వీర్లపల్లి వెంట ఉమ్మడి మండలాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు.


ప్రాన్సీస్‌రెడ్డి భౌతికకాయనికి సంతాపం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నేత వీర్లపల్లి శంకర్

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా విజయలక్ష్మి పండిట్



రాష్ట్ర కార్యదర్శిని సన్మానిస్తున్న విజయలక్ష్మిపండిత్.

**తాండూరు, మార్చి 2, ప్రభాతవార్త :** సిపిఐ పార్టీ వికారాబాద్ జిల్లా కార్యదర్శిగా విజయలక్ష్మిపండిత్‌ను నియమించారు. గురువారం హైదరాబాద్‌లోని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వికారాబాద్ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ క్రియాశీలక నాయకురాలు విజయలక్ష్మి పండిత్‌ను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వికారాబాద్ జిల్లాలో ప్రజా సమస్యలపై అవిశ్రాతంగా ఆమే పోరాటం చేస్తుంటారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజా ఉద్యమంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తనను జిల్లా కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు బాలమల్లేష్, సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

**- 5మందిపై కేసు, రూ. 4690 స్వాధీనం**

**తాండూరు, మార్చి 2, ప్రభాతవార్త :** పేకాట శిభిరంపై దాడిచేసి 5మందిని అదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి రూ. 4690 స్వాదీనం చేసుకోవడం జరిగిందని తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి పట్టణంలోని గ్యాస్ గోదాం సమీపంలోని ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ ఆద్వర్యంలో సిబ్బందితో కలిసి రైడ్ చేయడం జరిగిందని వివరించారు. ఈ క్రమంలో అక్కడ పేకాడుతున్న శ్రీనివాస్, జై, పవన్, మహేష్, షామోదిద్దన్‌లను అదుపులోకి తీసుకోని వారి వద్ద ఉన్న రూ. 4690 స్వాదీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. 5మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ తెలిపారు.

## నార్సింగ్ శ్రీ చైతన్య కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

**-ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్ కుమార్**




చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

**చేవెళ్ల మార్చి 2,ప్రభాతవార్త** నార్సింగ్ శ్రీ చైతన్య కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అద్యక్షుడు అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు.గురువారం కార్పోరేట్ విద్యసంస్థలను రద్దు చేయాలని కోరుతూ చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో అందోళన చేశారు.ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అద్యక్షుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఆంద్రా పాలకు విద్యాసంస్థలను మూసి వెస్తామని చేప్పిన సిఎం కెసిఆర్ అధికారంలోకి రాగానే పట్టించుకోవడంలేదన్నారు. శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు ఫీజుల దోపిడికి పాల్పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. విద్యార్థులను చదువుల పెరుతో మానసిక వత్తిడికి గురిచేస్తుందన్నారు. కాళాశాల యాజామాన్యం వెదింపులు ఎక్కువ కావడంతోనే విద్యార్థులు అత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. చనిపోయిన విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలన్నారు. విద్యార్థులు చనిపోతున్న విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి స్పందించకపోవడం విడ్డురంగా ఉందన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు ఏసు, విగ్నేష్, సోను కవిత, రమ్య, శ్రావణి తదితరులు పాల్గోన్నారు.

## ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు



**తలకొండపల్లి మార్చి2,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం,కేంద్రంలోని ప్రభుత్వాలు ప్రజలకు అవసరమాగు అన్ని వస్తువుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డివిరుస్తున్నారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీచంద్ రెడ్డి అన్నారు.గురువారం తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో గడగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజల మధ్యన చిచ్చు పెడుంతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచ ప్రజలను మోసానికి గురి చేస్తు కాలం గడుపుతున్నారని అన్నారు.అనంతరం లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,అంజయ్య గుప్తా,మోహన్ రెడ్డి,అజీమ్,దశరథం,తదితరులు ఉన్నారు.

## వీధి కుక్కల నుండి రక్షణకై విద్యార్థులకు అవగాహన

**కొడంగల్,మార్చి 2ప్రభాతవార్త** విద్యార్థులు వీధి కుక్కల బారి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు.గురువారం పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇందులో ప్రధానంగా కుక్కలకు గొలుసుతో ఉంటే వాటికి సమానంగా నడవకూడదని అన్నారు.అలాగే కుక్కలు అరిస్తే పరిగెత్తకూడదని,ఒకే ప్రదేశంలో నిలబడిపోవాలని సూచించారు. కుక్క ముఖంకు కాటు వేయకుండా ముదురుకొని కూర్చోవాలని అన్నారు.ఒకవేళ కుక్క కరిచిన వెంటనే సబ్బు పెట్టి కరిచిన ప్రదేశంలో గట్టిగా శుభ్రరచాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు భరత్,పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

# బిఆర్‌ఎస్‌తోనే ప్రజలకు బంగారు భవిష్యతు

## వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



బంట్వారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్

**కోట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉందని వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. గురువారం బంట్వారం మండల కేంద్రంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలతో ప్రతి మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. వికారాబాద్ నియోజక వర్గంలో రూ.235 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుం దన్నారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తు న్నామని రాబోయే రోజుల్లో అన్ని అభివృద్ధి పనులు చేసి చూపి స్తామన్నారు. మరోసారి అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేసి మన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంను బల పరిచి దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. అనంతరం చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ. వికారాబాద్‌కు మరోసారి కాబోయే ఎమ్మెల్యే మెతుకు అనంద్ అని అయన అన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోచ్చిన ఘనత ఒక బిఆర్ఎస్ పార్టీకే దుక్కుతుందని అభివృద్ధి సంక్షేమాల నిలువెత్తు నిజస్వరూప తెలంగాణను అవిష్కరించిన కేసీఆర్ వెంటే మనమంతా ఉండాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేసి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయక త్వంను బలపరిచి దేశ రాజకీయాల్లో క్రియశీలక పాత్ర పోషించాలన్నారు. మన ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల కోసం రైతుబంధు,దళితుల కోసం దళితబంధు, పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాములుయాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌గౌడ్, మండల సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి, యాచారం సర్పంచు బల్వంత్‌రెడ్డి, శరణరెడ్డి, అంతిరెడ్డి, బంట్వారం మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ ..గుండె గుండెకు కాంగ్రెస్

## తాండూరు టౌన్‌లో కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర



**తాండూరు టౌన్ మార్చి2,ప్రభాతవార్త :** భావి భారత ప్రధాని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, ఏఐసిసి మెంబర్ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు తాండూరు ఇంచార్జీ ఎం. రమేష్ మహారాజు కార్యకర్తలతో కలిసి హాత్ సే హాత్ జోడో యాత్రను తాండూరు టౌన్‌లోని 13వ వార్డులలో కొనసాగిస్తూ..ప్రజలతో మమేకమైన చేయి చేయి కలుపుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ వాదాన్ని వినిపిస్తూ యాత్రను సాగించారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని ,కరెంటు బిల్లులు మోత మోదుతుందని,సిలిండర్ ధర ఆకాశానంటిందని ,నిత్యవసర సరుకులు అందడం లేదని,పంటకు గిట్టుబాటు ధర రాలేదని ప్రజలు తమ గోడును రమేష్ మహారాజ్‌తో వెల్లిబుచ్చారు.ఈ సందర్బంగా రమేష్ మహారాజ్ మాట్లాడుతూ....రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.కావున కాంగ్రెస్‌కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు.

**పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని రమేష్ మహారాజ్ డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ..గత కొద్దిరోజు లుగా గ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశాన్ని తకుతున్నాయని పెట్రోల్,నిత్యవసర ధరల మంటతో నిరుపేద ప్రజలు అల్లాడుతున్నారని ఇప్పుడు మళ్లీ గ్యాస్‌పై 50 రూపాయలను పెంచి నిరుపేదల జీవితాలతో చెల్లగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు.పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.యాత్రలో పాల్గొన్న వారు పిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్,బషీరాబాద్ మాజీ జడ్పిటిసి ఎం.రాకేష్, ఉత్తమ్ చంద్,జనార్దన్ రెడ్డి,నర్సింలు, నర్సిరెడ్డి, తాండూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలీమ్,తాండూరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ హాబిబ్ లాలా, తాండూరు టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ కాజా,రియాజుద్దీన్,కాంగ్రెస్ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు బషారత్,మాజీ కౌన్సిలర్ వడ్డే శ్రీనివాస్ ,పి బసవరాజ్,సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్,హబీబ్ ,బంటు వేణు, కాలేద్ సైసుల్లా స్టేట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ బాతుల వెంకటేష్,బాతుల భీమ్ శంకర్,రాము నాయక్,కౌన్సిలర్ బాతుల నాగు,జలాల్,సమాద్,కయ్యుం పాషా సయ్యద్ నవాజ్,రాము,మహమ్మద్,అశోక్,వేణు,నవీన్,అశోక్ రెడ్డి,అబ్దుల్ మతిన్,అడ్వకేట్ భీము,రామలింగం,మైనార్టీ నాయకులు కాలేద్,రియాజ్, కాంగ్రెస్ నాయకులు బలరాం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మంజూరు చేసిన శ్మశాన వాటికను సద్వినియోగం చేసుకోవాలి

**-దామరిగిద్దలో దళితుల ఇండ్ల మధ్యన గల శ్మశాన వాటికను పరిశీలిస్తాం**

**-సామరస్యంగా శ్మశాన వాటిక స్థలం సమస్యను పరిష్కరించుకోవాలి**

**-దామరిగిద్ద గ్రామ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా వెల్లడి**

**చేవెళ్ల మార్చి 2,ప్రభాతవార్త** ఒకే..గ్రామం...ఒకే..స్మశానం అనే నినాదంతో ప్రభుత్వం మంజూరు చేసిన స్మశాన వాటికను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని దామరిగిద్ద గ్రామ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా సూచించారు.గురువారం చేవెళ్లలో విలేకరుల సమావేశంలో దామరిగిద్ద గ్రామ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా మాట్లాడుతూ ...గతంలో దామరిగిద్ద గ్రామం చిన్నగా ఉండేదని,ప్రస్తుతం గ్రామం కూడ పెద్దగా విస్తరిస్తుందన్నారు. రోజు రోజుకు గ్రామం అభివృద్ది చేందుతున్న తరుణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామానికి స్మశానవాటికను మంజూరు చేసిందన్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన స్మశాన వాటిక పనులు పూర్తి చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు కుల,మతాలకు అతీతంగా ప్రభుత్వం మంజూరు చేసిన స్మశానవాటికను ఉపయోగించుకోవాలన్నారు. కాని కొందరు పాత స్మశానవాటికను ఉపయోగించుకుంటామని పట్టుబట్టడం సరికాదన్నారు. దళితుల కాలనీకి పక్కనే గతంలోస్మశాన వాటిక ఉందని, ప్రస్తుతం నూతనంగా స్మశానవాటికను ఊరికి దూరంగా నిర్మించడం జరిగిందన్నారు.ప్రభుత్వం సర్వేనంబర్ 153లో స్మశానవాటికకు 2 ఎకరాలను భూమిని కేటాయించిందని,గ్రామస్తులందరు నూతనంగా నిర్మించిన స్మశాన వాటికలో మాత్రమే శవాలను పూడ్చిపెట్టాలన్నారు. దళితవాడకు అనుకుని ఉన్న స్మశానవాటికలో ఎవరు కూడ శవాలను పూడ్చిపెట్టకూడదని,దళితుల ఇండ్ల మధ్యన గల స్మశానవాటిక స్థలంను గ్రామ పంచాయతీ సభ్యులు పరిశీలించి ఎం చేయాలో తీర్మాణం చేస్తామని, ఇండ్ల మధ్యన స్మశానంను తొలగించాని దళితులందరు వినతి పత్రంను సమర్పించారని, మరి కోందరు స్మశాన వాటికను కబ్జా చేస్తున్నారని పిర్యాదు చేస్తున్నారన్నారు. గ్రామంలోని ప్రజలు ఇరు వర్గాలుగా విడిపోయి గోడవలు పెట్టుకోవద్దని, గ్రామంలో కుర్చుని సామారస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

## బాబా ఆశీస్సులు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు

**కొందుర్గు, మార్చి 2, (ప్రభాతవార్త) :** కళ్యాణ దర్గా బాబా ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కోరారు. గురువారం మండల పరిధిలోని టేకులపల్లి గ్రామ శివారులో జరుగుతున్న కళ్యాణ దర్గా బాబా ఉర్సు ఉత్సహాలలో ఆయన పాల్గొని దర్గాపై దట్టీలు కప్పి చద్దరు గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కొందుర్గుతో పాటు షాబాద్ మండల ప్రజలు కులమతాలకు ఆతీతంగా ఉర్సులో పాల్గొని బాబాను దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకోవటము అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఇద్రీస్, విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, సర్పంచులు వెలువర్తి పవిత్రాదేవి, ఆదిలక్ష్మి, నర్సింహ్మారెడ్డి, రాంరెడ్డి, నాయకులు వి.మోహన్‌రెడ్డి, గోపాల్, దర్గా రాంచందర్ రెడ్డి నర్సింలు, శ్రీకాంత్‌గౌడ్, చెన్నారెడ్డి, రఫీక్, మల్లేష్, సాధిక్, గొల్ల యాదయ్య,టైలర్ వెంకటయ్య, కృష్ణ, హాలీమ్, మజీద్, ఇబ్రహీం పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఐఎం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



కొడంగల్‌లో పార్టీ జెండాను అవిష్కరిస్తున్న నాయకులు

**కొడంగల్,మార్చి 2ప్రభాతవార్త** ఎంఐఎం పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఆ పార్టీ తాలూకా అద్యక్షులు ఎస్కే.గుల్షన్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని పార్టీ కార్యాలయ ప్రాంగణంలో పార్టీ జెండాను అవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంఐఎం పార్టీ అనేక పోరాటాలు చేస్తు ప్రజల పక్షాన నిలుస్తున్నదని చెప్పుకొచ్చారు.ఎంపీ అసదొద్దిన్,ఎమ్మెల్యే అక్బరోద్దిన్‌ల నేతృత్వంలో దేశ వ్యాప్తంగా పార్టీ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.దేశంలో ముస్లీంలపై అణిచివేత కోసం దాడులు జరుగుతున్నాయని,కొందరు నాయకులు తాము వచ్చిన తరువాత అభివృద్ధి జరిగిందని చెప్పడం హాస్యస్పదంగా ఉందని తెలిపారు. స్వాతంత్రంకు పూర్వమే కొడంగల్‌కు గొప్ప పేరు ఉందని గుర్తు చేశారు.వచ్చే ఎన్నికల్లో ఎంఐఎం సత్తా చాటుతామని అన్నారు.కార ్యక్రమంలో నాయకులు ముర్తుజ,షేక్ అజార్,సయ్యద్ ముస్తాఫా,ఎండీ,రఫీ,ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన సిలెండర్ ధరలకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా



విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**కొడంగల్,మార్చి 2ప్రభాతవార్త** పెరిగిన సిలెండర్ ధరలకు నిరసనగా శుక్రవారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో ధర్నా చేపట్టడం జరుగుతుందని ఆ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,నవాజోద్దిన్,అమీర్‌ఖాన్‌లు తెలిపారు.గురువారం వారు విలేకరులతో మాట్లాడుతు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తరుచు సిలెండర్ ధరలను పెంచుతు సామాన్య,మద్య తరగతి ప్రజలపై పెనుభారం మోపుతుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టనున్న ధర్నాకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజరుకానున్నారని,ఇందుకుగాను కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల తదితర మండలాల నుంచి ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు ఘన సన్మానం

**కొడంగల్,మార్చి 2ప్రభాతవార్త** వికారాబాద్ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా విధుల్లో చేరిన క్రాంతి కుమార్ గురువారం కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని రావులపల్లిలో పర్యటించారు.ఈ సందర్బంగా ఆయనకు కొడంగల్ మెడికల్ అసోసియోషన్ ఆధ్వర్యంలో శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా పట్టణంలోని రాఠవేంద్ర ఫంక్షన్‌హాల్‌ల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొనడంతో మెడికల్ అసోసియోషన్ అద్వర్యంలో సన్మానించారు.కార్యక్రమంలో మెడికల్ అసోసియోషన్ జిల్లా ఈసీ సభ్యులు దాసప్పయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, ఎల్.శ్రీకిషన్‌రావు, విద్యాసాగర్,పురుషోత్తం,జగదీష్,అశోక్,ప్రభాకర్‌రావు,శ్రీనివాస్‌రెడ్డి,బస్వరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌ను సన్మానిస్తున్న అసోసియోషన్ సభ్యులు

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**పరిగి మార్చి2,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలను అలవర్చుకోవాలని పలువురు పేర్కొన్నారు. గురువారం పరిగి పట్టణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానం 36వ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండోవ రోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పరిగి మాజీ శాసన సభ్యులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి సతీమణి గిరిజ, స్థానిక శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి సతిమణి ప్రతిమ రెడ్డి,కొప్పుల అనిల్ రెడ్డి కొప్పుల దీప్తి రెడ్డి ఆధ్వర్యంలో చండియాగం జరిపించారు.ఈ యాగంలో పరిగి మహిళలు నియోజకవర్గం ప్రజలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

**వికారాబాద్, మార్చి 02, ప్రభాతవార్త:** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొత్త గట్టు శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా శేరి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా దుద్యాల వెంకటయ్య ముదిరాజ్‌లు ఎన్నుకుని, వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ, జిల్లాలో ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం, రిజర్వేషన్ సాధన కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. అన్ని మండలాల్లో కమిటీలు వేసి, విద్య ఉద్యోగ సాధికారత కోసం పని చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవన్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.వెంకటయ్య, ఎస్.మొగులయ్య, జీ.కిష్టయ్య,ఎస్.విజయకుమార్, కే.శ్రీశైలం, డి.వెంకటయ్య, గుడాల వెంకటయ్య. కే.రామకృష్ణ, దనేశ్వర్, అర్.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళకల్‌కు నూతన బస్సు



మేడ్చల్ బస్ డిపోలో కాళకల్ బస్సును ప్రారంభించిన డిఎం సుధాకర్

**మేడ్చల్, మార్చి 2. ప్రభాతవార్త ః** ప్రజలు, విద్యార్థుల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెదక్ జిల్లా, మనోహరాబాద్ మండలంలోని కాళకల్ గ్రామానికి మేడ్చల్ డిపో నుంచి గురువారం నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. మేడ్చల్ నుండి ఉదయం 7.45 కు, సాయంత్రం 4.40 కి, అదే విదంగా కాళకల్ నుండి ఉదయం 8.15కు, సాయంత్రం 5.10కి బస్సులు నడుస్తాయని మేడ్చల్ బస్ డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఈ సౌకర్యాన్ని విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరాడు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర

**మేడ్చల్, మార్చి 2. ప్రభాతవార్త ః** మేడ్చల్‌లోని శ్రీ దాక్షాయని రామలింగేశ్వర స్వామి దేవాలయ జాతర ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగింది. స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా గురువారం ఉదయం రథోత్సవం జరిపారు. దేవాలయ సమీపం నుంచి తెల్లవారు జామున 4.30 గంటలకు ప్రారంభించి కిందిబస్తి వరకు వందలాది మంది రథాన్ని ఊరేగించారు. అనంతరం రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం జాతర సందర్భంగా మండలంతో పాటు వివిద ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారికి అభిషేకాలు, పూజలు జరిపారు. తీన్మార్ మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు, ఆయా పార్టీల నేతలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్‌పై అవగాహన



ప్రచార కార్యక్రమంలో ఉపాధ్యాయులు

**యాచారం, మార్చి 2 ప్రభాతవార్త** టిఎస్ పిఆర్‌టియు బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని మండలంలోని గునగల్, చింతుల్ల, నందివనపర్తి, మేడిపల్లి, కొత్తపల్లి, మాల్, నల్లవల్లి, చింతపట్ల, యాచారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు గునగల్ మోడల్ స్కూల్, యాచారం కెజిబివి పాఠశాలలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో మోడల్ బ్యాలెట్ పేపర్‌తో ఆసంఘం నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. బ్యాలెట్ పేపర్‌లోని 11వ క్రమ సంఖ్య నందు అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి ఫోటో పక్కన గల బాక్సులో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అవగాహన కల్పిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్, మండల భాద్యులు మహేష్, యాదగిరి, భోజయ్య, చిందం వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్లీనరీలో పాల్గొన్న మండల నాయకులు

**యాచారం, మార్చి 2 ప్రభాతవార్త** మంచాల మండలంలో గురువారం జరిగిన ప్లీనరీలో యాచారం మండలం నుండి జిల్లా కార్యదర్శి భాస్కర్, జిల్లా కోర్ కమిటీ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, మండల కమిటీ సభ్యులు, గ్రామశాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్లీనరీలో పాల్గొన్న మండల నాయకులు